(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి: 4 సంచిక: 241 (కాంప్లిమెంటరీ కాఫీ) ఎడిటర్: వెంకన్న 11-06-2026. గురువారం. Digital Edition

# బాలికపై దాడి అత్యంత హేయామైన ఘటన

## నా మనసు కలిసి వేసింది కందాల..



**ఖమ్మం జూన్ 10 ప్రజా వేదిక న్యూస్**

ఖమ్మంలో బాలికపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అనీ, బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, అన్నారు. ఖమ్మం నగరం లో బాలిక పై జరిగిన అమా నుష దాడి, హత్యాయత్నం ఘటనపై పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాం తి, వ్యక్తం చేశారు. బుధవా రం ఆయన ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న బాలి కను పరామర్శిం. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి మనో ధైర్యం చెప్పారు. ప్రతి విషయంలోనూ ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన బాలికపై జరిగిన ఈ దాడి తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. సమాజం తలదించు కునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుడి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.